# సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి

- బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్
- వడూర్‌లో ఇంటింటి ప్రచారం



నేరడిగొండ: వృద్ధురాలికి మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

నేరడిగొండ, నవంబర్ 14 : పేదలకు మంచి చేసేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని వడూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య ఉన్న నాయకుడిని చూసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తొమ్మిదిన్నర ఏళ్లుగా పేదలకు ఉపయోగపడేలా అనేక సంక్షేమ పథకాలను బీఆర్ఎస్‌ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు తదితరపథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని వివరించారు. మరో సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.400కు గ్యాస్ సిలిండర్, రూ.15లక్షల ఆరోగ్య బీమా, రూ.5లక్షల జీవిత బీమా తదితర పథకాలను ప్రవేశ పెట్టనున్నామన్నారు. గత ప్రభుత్వాలు గిరిజన తండాలను, గూడేలను పట్టించుకోలేదన్నారు. గత పాలకుల హయాంలో గ్రామాల్లో తాగునీటి కోసం కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ సారథ్యంలో ఇంటింటికీ మిషన్‌భగీరథ నీరు వస్తుందని దీంతో నీటి సమస్యకు చెక్ పడిందన్నారు. అలాగే సాగునీటి కోసం చెరువుల పునరుద్ధరణతో పాటు చెక్‌డ్యాంలు నిర్మించినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆశీర్వాదం, కేటీఆర్ ఆశీస్సులతో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముందుగా గ్రామంలో జాదవ్ అనిల్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ గాదె సమత, పెంట వెంకటరమణ, విశాల్‌కుమార్, ఎంపీటీసీ అంబేకరి పండరి, సీనియర్ నాయకులు శంకర్, సయ్యద్ జహీర్, భీంరెడ్డి, ఉప సర్పంచ్ ఫయాజ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు పాలశంకర్, నవీన్, రాములు, భూషణ్, శ్రీకాంత్, సుభాష్‌గౌడ్, గులాబ్‌సింగ్, రవీందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరడిగొండ: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి




ఇచ్చోడ : మాట్లాడుతున్న నాయకులు పెంటన్న

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 14 : ఇచ్చోడ – నిర్మల్ జాతీయ రహదారిపై ఈ నెల 16వ తేదీన నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల శాఖ నాయకులు పెంటన్న, ఎక్బల్, ఉపసర్పంచ్ తోకల చిన్న రాజన్న, గోర్ల రాజన్న అన్నారు. మంగళవారం సిరికొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్నందున పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాంసి, నవంబర్ 14: ఇచ్చోడలో ఈ నెల 16వ తేదీన నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను తాంసి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు పిలుపునిచ్చారు. ఈ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు గ్రామాల వారీగా జన సమీకరణ చేపట్టినట్లు వెల్లడించారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి



ఇచ్చోడ: సిరికొండ మండలం రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 14 : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పార్టీ మండల ఉపాధ్యక్షుడు సునీల్ అన్నారు. మంగళవారం సిరికొండ మండలం రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాదవ్ దినేశ్, పిట్ల విజయ్‌కుమార్, పెందూర్ భగవంత్‌రావ్, శంకర్ పటేల్, నాగోరావ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మండలంలో..

ఇంద్రవెల్లి, నవంబర్ 14: మండలం కేంద్రంతో పాటు సట్వాజీ గూడ, మర్కగూడ, బుర్సాన్‌పటార్, నవగూడ గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే బీఆర్ఎస్ నాయకులతో కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఖానాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్, మండల కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీ బేగ్, మాజీ సర్పంచ్ సుంకట్‌రావ్, సీనియర్ నాయకుడు డోంగ్రే గణేశ్, శివాజీ, ధన్‌రాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన రజక సంఘం సభ్యులు



ఎంపీపీ తుల శ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రజక సంఘం నాయకులు

బోథ్, నవంబర్ 14 : బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం 200 మంది రజక సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బోథ్ రజక సంఘం అధ్యక్షుడు కందుల గంగారాం, కోశాధికారి బండి నారాయణ, ఉపాధ్యక్షుడు సొనేపురం రమేశ్, సభ్యులు మంచికుంట లచ్చన్న, సోమన్‌పెల్లి రమేశ్, సిల్మూరి సతీశ్, లోస్రం నరేశ్, మంచికుంత నరేశ్, సోమన్‌పెల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 14 : మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ ఏరియాలో సీపీఎస్ ఇన్‌స్పెక్టర్ సాయినాథ్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. జానకిరాం అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహణకు రూ.2500 విలువ చేసే 20 లిక్కర్ బాటిళ్లు తీసుకెళ్తుండగా వాటిని సీజ్ చేసి అతడిని అదుపులో తీసుకున్నారు. మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయనున్నట్లు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సాయినాథ్ తెలిపారు.

## బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి



బోథ్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి

బోథ్, నవంబర్ 14: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్ అండగా ఉన్నారని జడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ దామెర్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు సోలంకి సత్యనారాయణ, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, బీసీ సెల్ మండల బీమా బుచ్చన్న, మైనార్టీ అధ్యక్షుడు రఫీ, సీనియర్ నాయకులు దేవీదాస్, వహీద్, రమణ, రఫీ, నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలమడుగులో..

తాంసి(తలమడుగు), నవంబర్ 14 : తలమడుగులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అభిరాంరెడ్డి, మేకల రవికాంత్ యాదవ్, రవీందర్, నేతుల గంగన్న, సత్యపాల్, సునీతారెడ్డి, నిఖిల్ రెడ్డి, శ్రీకాంత్, నారాయణ పాల్గొన్నారు.

## ముగిసిన దండారీఉత్సవాలు

బోథ్, నవంబర్ 14: బోథ్ మండలంలోని అందూర్, నాగపూర్, మందబొగడ, నిగిని, బాబేర, రేండ్లపల్లె, నక్కలవాడ, లక్ష్మీపూర్, కొత్తపల్లె, సాంగ్వి, కరత్వాడ, జిడి పల్లె, పట్నాపూర్, ఇంకర్‌పల్లె, నేరడుపల్లె, చింతగూడా, కంటేగాం, నేరెడుపల్లె గూడ గ్రామాల్లో పది రోజుల పాటు నిర్వహించిన దండారీ ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఆయా గ్రామాల్లో కోలబోడి పూజల అనంతరం గుస్సాడీలు విరమణ చేశారు. అంతకుముందు ఆయా గూడల్లోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మేకలు, కోళ్లు బలి ఇచ్చారు.

తాంసి, నవంబర్ 14 : మండలంలోని అంబుగాం, వామన్‌నగర్, గిరిగాం, లింగూడ గ్రామాల్లో దండారీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రామ పటేల్ వారి కుల దైవానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తూర్పుబాయి యశ్వంత్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు ఆత్రం భరత్, గ్రామ పటేల్ ఆత్రం మల్లు, గ్రామ పెద్దలు భీంరావ్, సంభాజీ, మారుతి, కేశవ్ పాల్గొన్నారు

## అభ్యర్థులు ఖర్చుల వివరాలు సమర్పించాలి

బోథ్, నవంబర్ 14 : బోథ్ శాసన సభ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి తన ఖర్చుల వివరాలను అందించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులందరు మొదటి విడుతగా ఈనెల 18న, రెండో విడుతగా 22న, మూడో విడుతగా 26న ఖర్చుల వివరాలు ఆర్వో కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి తనిఖీ పూర్తయ్యే వరకు సంబంధిత అభ్యర్థులు కాని, ఏజెంట్లు కాని పూర్తి వివరాలతో అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

## సంక్షేమం చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



సిరికొండలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు భరత్ చౌహాన్

ఇచ్చోడ, నవంబర్ 14 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పార్టీ నాయకులు భరత్ చౌహాన్ అన్నారు. మంగళవారం సిరికొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సభలో ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన 500 మంది కాంగ్రెస్ నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విఠల్ రెడ్డి, ఇరిగేషన్ చైర్మన్ వేణుగోపాలచారి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పిట్ల విజయ్‌కుమార్, సునీల్, బిక్కు, లస్మన్న, హరిప్రసాద్, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ మీటింగ్‌ను పరిశీలించిన డీఈవో

తాంసి, నవంబర్ 14: విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఈవో ప్రణీత అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ మీటింగ్‌ను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని అన్నారు. ఆమె వెంట ఎంఈవో శ్రీకాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు.